11
నమస్తే తెలంగాణ
హైదరాబాద్, గురువారం 27 జూన్ 2024
www.nipuna.ntnews.com,
www.facebook.com/ntnipuna

నిపుణ

నమస్తే తెలంగాణ
Telangana Today



వాస్తవిక అంశాలు.. సంగత సత్యాలు

భారతీయ సాక్ష్య అధినియం -2023

సాక్ష్యాలకు సంబంధించి చట్టాన్ని ఏకీకృతం చేసే సంకల్పంతో 1872లో అప్పటి బ్రిటిష్ ఇండియా ప్రభుత్వం ఇండియన్ ఎవిడెన్స్ యాక్ట్ 1872 పేరుతో ఒక చట్టాన్ని అమల్లోకి తెచ్చింది. ఈ చట్టం 1872, సెప్టెంబర్ 1నుంచి అమల్లోకి వచ్చింది. నాటి ప్రముఖ బ్రిటిష్ లాయర్, జడ్జి, రచయిత, తత్వవేత్త సర్ జేమ్స్ ఫిడ్జ్‌జేమ్ స్టీఫెన్ చేసిన కృషి ఆధారంగా ఈ ఎవిడెన్స్ యాక్ట్ రూపుదిద్దుకుంది. సాక్ష్యాల ఆధారంగా చట్టాన్ని సుసంఘటితం చేయడం వల్ల ఒక కేసుకు సంబంధించిన వాస్తవాలపై కోర్టులు ఒక నిర్దిష్ట అవగాహనకు వచ్చి తీర్పు చెప్పడానికి వీలు కలుగుతుందనేది దీన్ని అమల్లోకి తేవడం వెనుక ఉన్న ప్రధాన ఉద్దేశం.

- భారత ప్రజాస్వామ్యంలో ఇండియన్ ఎవిడెన్స్ యాక్ట్‌తో సహా నేరన్యాయ చట్టాలను (క్రిమినల్ లా) సమగ్రంగా సమీక్షించి వర్తమాన పరిస్థితులకు అనుగుణంగా రూపుదిద్దాలన్న డిమాండ్ స్వాతంత్ర్యం వచ్చిన దగ్గరి నుంచి కొనసాగుతూనే ఉంది. నిజానికి లా ఆఫ్ ఎవిడెన్స్ (సాక్ష్యాలకు సంబంధించిన చట్టం) దృఢమైన విధానపరమైన చట్టం కాదు. ఇది 'విశేషణ చట్టం' (adjective law) విభాగం కిందికి వస్తుంది. ఇది అర్జీ లేదా మనవి (కోర్టులో) చేసుకునే ప్రక్రియను నిర్వచిస్తుంది. దీని ద్వారానే విధానపరమైన చట్టాలు క్రియాత్మకమవుతాయి. అయితే ప్రస్తుతం అమల్లో ఉన్న చట్టాలు గత ఐదు దశాబ్దాలుగా దేశం సాధించిన సాంకేతిక ప్రగతికి అనుగుణంగా లేకపోవడం గమనార్హం. ఈ నేపథ్యంలో ఇతర విషయాలకు సంబంధించి ఈ నూతన చట్టం కింది అంశాలను విశదీకరించింది.

1. ఇది ఎలక్ట్రానిక్ రూపంలో సాక్ష్యాన్ని అందించే వెసులుబాటు కల్పిస్తుంది. దీనికి అనువుగా సాక్షులు, నిందితులు, నిపుణులు, బాధితులు తమవద్ద ఉన్న ఎలక్ట్రానిక్ రూపంలోని సాక్ష్యాలతో కోర్టులో ప్రవేశించవచ్చు.
2. కోర్టుకు సమర్పించే డాక్యుమెంట్ల మాదిరిగానే, ఎలక్ట్రానిక్ లేదా డిజిటల్ రికార్డులను అనుమతించడానికి వీలు కల్పించింది.
3. ఇది అనుబంధ సాక్ష్యాల పరిమితిని మరింతగా విస్తరింపజేసింది.
4. అనుమతించదగిన వాస్తవాలకు వాటికి సంబంధించి సర్టిఫికేషన్‌కు కొన్ని పరిమితులుండాలని ఇది కోరుతున్నది. ప్రవేశపెట్టిన ప్రతిపాదిత బిల్లు మరింత కచ్చితంగా ఉండాలని, ఒక కేసుకు సంబంధించిన వాస్తవాలు, పరిస్థితులను సాక్ష్యాల రూపంలో అంచనా వేయడానికి ఏకీకృత నిబంధనలు అవసరమని ఈ చట్టం పేర్కొంటున్నది.

- భారతీయ సాక్ష్య బిల్లు2023 పేరుతో కేంద్ర ప్రభుత్వం 2023 ఆగస్టు 11న ప్రవేశపెట్టింది. అయితే దాన్ని ఉపసంహరించుకొని స్టాండింగ్ కమిటీ పరిశీలించి చేసిన కొన్ని సిఫారసులను ఇందులో చేర్చి భారతీయ సాక్ష్య (రెండవ) బిల్లు2023 పేరుతో డిసెంబర్ 12న ప్రభుత్వం లోక్‌సభలో ప్రవేశపెట్టింది. 2023, డిసెంబర్ 25న ఈ బిల్లుకు రాష్ట్రపతి ఆమోదం తెలిపారు. భారతీయ సాక్ష్య బిల్లు 2023 నిబంధనలు 2024, జూలై 1 నుంచి అమల్లోకి వస్తాయని కేంద్ర ప్రభుత్వం నోటిఫికేషన్ జారీ చేసింది. భారతీయ సాక్ష్య (రెండవ) బిల్లు-2023లో మొత్తం 170 సెక్షన్లున్నాయి.

ముఖ్యాంశాలు

- ఇండియన్ ఎవిడెన్స్ యాక్ట్1872 (ఐ.ఇ.ఎ) స్థానంలో జూలై 1వ తేదీ నుంచి భారతీయ సాక్ష్య (రెండవ) బిల్లు 2023 (బీఎస్‌బీ2) అమల్లోకి రానుంది. ఐ.ఇ.ఎలో పేర్కొన్న చాలా నిబంధనలను యధాతథంగా ఇందులో కూడా కొనసాగించారు. ముఖ్యంగా అంగీకారం, వాస్తవాల పొందిక, నిరూపించుకునే బాధ్యత వంటి అంశాల్లో ఏవిధమైన మార్పులు చేయలేదు. ఐ.ఇ.ఎ రెండు రకాల సాక్ష్యాలను సమకూరుస్తుంది. మొదటిది డాక్యుమెంట్ల రూపంలో రెండవది మౌఖిక పరమైనది. మొదటి దాన్ని ప్రాథమిక సాక్ష్యమని రెండవదాన్ని ద్వితీయ ప్రాధాన్య సాక్ష్యమని పేర్కొంటారు. డాక్యుమెంట్ల రూపంలో సమర్పించే ప్రాథమిక సాక్ష్యంలో ప్రధానంగా ఒరిజినల్ డాక్యుమెంట్లనే సమర్పిస్తారు. ద్వితీయ ప్రాధాన్య సాక్ష్యంలో ఒరిజినల్ డాక్యుమెంట్లలో ఉన్న సమాచారాన్ని మరో రూపంలో ప్రవేశపెట్టడం చేస్తారు. బీఎస్‌బీ2 ఈ రెండింటిని ఎటువంటి మార్పులేకుండా కొనసాగించినా అదనంగా ఎలక్ట్రానిక్ రికార్డులను, డాక్యుమెంట్లుగా పరిగణించింది. ఐ.ఇ.ఎ. ఎలక్ట్రానిక్ రికార్డులను ద్వితీయ ప్రాధాన్య సాక్ష్యాలుగా పరిగణిస్తే, బీఎస్‌బీ2 ఎలక్ట్రానిక్ రికార్డులను ప్రాథమిక సాక్ష్యాలుగా గుర్తించింది. సెమీకండక్టర్ మెమరీ లేదా కమ్యూనికేషన్ పరికరాల్లో (స్మార్ట్ ఫోన్లు, ల్యాప్‌టాప్‌లు) నిక్షిప్తమైన సమాచారాన్ని బీఎస్‌బీ2 రికార్డులుగా పేర్కొంది. మౌఖిక లేదా లిఖితపూర్వకంగా అంగీకరించడం, డాక్యుమెంట్‌ను పరిశీలించడంలో నిపుణుడైన వ్యక్తి, డాక్యుమెంట్‌ను పరిశీలించిన అనంతరం ఇచ్చే వాంగ్మూలాన్ని ద్వితీయ ప్రాధాన్య సాక్ష్యంగా బీఎస్‌బీ2 గుర్తించింది.

ఎలక్ట్రానిక్ సాక్ష్యం

- ఎలక్ట్రానిక్ రికార్డులు ట్యాంపరింగ్‌కు గురయ్యే అవకాశముందని సుప్రీంకోర్టు అభిప్రాయపడింది. దర్యాప్తు సందర్భంగా అటువంటి రికార్డులు ట్యాంపరింగ్‌కు లేదా వాటిల్లోని విషయంలో మార్పులు చేర్పులు చేయడం వంటి ప్రమాదం ఉన్న నేపథ్యంలో, అటువంటి రికార్డులను ఆమోదించేందుకు అవసరమైన నిబంధనలను బీఎస్‌బీ2 పేర్కొంది. దీని ప్రకారం అటువంటి రికార్డులను ప్రవేశపెట్టేముందు వాటి సప్రమాణికతను నిర్ధారిస్తూ ఒక సర్టిఫికెట్‌ను సమర్పించాలి. కొన్ని ఎలక్ట్రానిక్ డాక్యుమెంట్లకు ఇటువంటి సర్టిఫికెట్ జత చేయాల్సిన అవసరం ఉండకపోవచ్చు. అటువంటి డాక్యుమెంట్లను బీఎస్‌బీ2 వర్గీకరించింది. ఇది వివాదానికి కారణభూతమయ్యే అవకాశముంది. పోలీసు కస్టడీలో నిందితుడు ఇచ్చిన సమాచారం ఆధారంగా కనుగొన్న వాస్తవాన్ని నిరూపించాలనేది ఐ.ఇ.ఎ. నిబంధన. బీఎస్‌బీ2 ఈ నిబంధనను యధాతథంగా ఉంచింది. అయితే పోలీసు కస్టడీలో నిందితులతో బలవంతంగా చెప్పించే అవకాశాలే ఎక్కువని కోర్టులు, వివిధ కమిటీలు స్పష్టం చేశాయి. ఒక నిందితుడు పోలీసు కస్టడీలో ఉన్నప్పుడు చెప్పిన విషయాలను విశ్వసించవచ్చునని ఐ.ఇ.ఎ, బీఎస్‌బీ2లు పేర్కొన్నాయి. బయట చెప్పే విషయాలను అంగీకరించాల్సిన అవసరం లేదన్నది వాటి అభిప్రాయం. లా కమిషన్ ఈ వివక్షను తొలగించాలని సిఫారసు చేసింది. లా కమిషన్ చేసిన సిఫారసుల్లో చాలావాటిని బీఎస్‌బీ2లో చేర్చలేదు. పోలీసు కస్టడీలో నిందితుడు గాయపడినప్పుడు, పోలీసు అధికారే వీటికి కారణమని అనుమానించవచ్చునని చేసిన లా కమిషన్ సిఫారసును పట్టించుకోలేదు.

కోర్టుల్లో చెప్పే సాక్ష్యమే ఆమోదయోగ్యం

- భారతీయ కోర్టుల్లో సాక్ష్యాల ఆమోదయోగ్యతను ఇండియన్ ఎవిడెన్స్ యాక్ట్ (ఐ.ఇ.ఎ.)1872 వివరిస్తుంది. ఇది సివిల్, క్రిమినల్ ప్రొసీడింగ్స్‌కు వర్తిస్తుంది. తర్వాతి కాలంలో నేరసంబంధ సంస్కరణలు, సాంకేతిక అభివృద్ధి నేపథ్యంలో ఐ.ఇ.ఎ.లో తదనుగుణంగా ప్రభుత్వాలు మార్పులు చేర్పులు చేస్తూ వచ్చాయి. 2000 సంవత్సరంలో ఎలక్ట్రానిక్ రికార్డులను ద్వితీయ స్థాయి సాక్ష్యాలుగా స్వీకరించడానికి వీలు కల్పించేవిధంగా ఐ.ఇ.ఎ.లో నాటి యు.పి.ఎ. ప్రభుత్వం సవరణలు చేసింది. 2013లో అప్పటి యు.పి.ఎ. ప్రభుత్వం అత్యాచార కేసుల్లో అంగీకారానికి సంబంధించిన నిబంధనలను ఐ.ఇ.ఎ.లో చేర్చింది. దీని ప్రకారం మహిళ అంగీకరించిందన్న అంశాన్ని నిరూపించుకోవాల్సిన బాధ్యత తను నిందితుడికి బదలాయించింది. ఈ అంగీకార నిర్ధారణకు బాధితురాలి ప్రవర్తన, లైంగిక చరిత్రకు సంబంధం లేదని స్పష్టం చేసింది. ఐ.ఇ.ఎ.ను పలు సందర్భాల్లో పరిశీలించిన లా కమిషన్ కొన్ని కీలక సవరణలను సిఫారసు చేసింది. ముఖ్యంగా కస్టడీలో పోలీసుల హింస, నిందితులు అంగీకరించినట్టుగా పోలీసులు చెప్పే అంశాల స్వీకారయోగ్యత, క్రాస్ ఎగ్జామినేషన్‌ల విషయంలో చేపట్టాల్సిన మార్పులకు సంబంధించినవే ఈ సిఫారసులు.
- భారతీయ సాక్ష్య (రెండవ) బిల్లు2023లో ఇండియన్ ఎవిడెన్స్ యాక్ట్‌లో పేర్కొన్న చాలా నిబంధనలను యధాతథంగా ఉంచారు. అవి:

ఆమోదయోగ్య సాక్ష్యం: న్యాయ వ్యవహారాల్లో భాగస్వాములుగా ఉన్న పార్టీలు మాత్రమే ఆమోదయోగ్య సాక్ష్యాన్ని ఇవ్వగలవు. ఆమోదయోగ్య సాక్ష్యాన్ని రెండు రకాలుగా వర్గీకరించారు. మొదటిది 'వాస్తవిక అంశాలు', రెండవది 'సంగత సత్యాలు'. న్యాయ వ్యవహారంలో ఉనికి, స్వభావం, ఏదైనా హక్కు పరిధి, పాత్ర, దావా అనర్హత లేదా నిరాకృతత్వాలను నిర్ణయించేది వాస్తవిక అంశాలు మాత్రమే. సంగత సత్యాలంటే కేసుకు సంబంధించినవై ఉంటాయి. ఇండియన్ ఎవిడెన్స్ యాక్ట్ రెండు రకాల సాక్ష్యాలను పేర్కొంది. ఒకటి డాక్యుమెంట్ల రూపంలో సమర్పించేది కాగా రెండవది మౌఖికంగా చెప్పేది.

నిరూపిత వాస్తవం: సమర్పించిన సాక్ష్యాన్ని బట్టి 'నిజం' ఉన్నదని లేదా కేసు ఉన్న పరిస్థితుల్లో ఒక వివేకవంతుడైన వ్యక్తి 'నిజం' ఉన్నదని భావించినప్పుడు ఏవిధంగా వ్యవహరిస్తాడనేది విశ్వాసంలోకి తీసుకున్నప్పుడు కోర్టు నిరూపిత వాస్తవంగా పరిగణించవచ్చు.

పోలీసులు సమర్పించే నేరాంగీకార వాంగ్మూలాలు: ఒక పోలీసు అధికారి ఎదుట నేరాన్ని ఒప్పుకోవడం, పోలీసు కస్టడీలో నేరాంగీకారాన్ని స్వీకారయోగ్యమైనవిగా పరిగణించరు. అయితే వీటిని ఒక మేజిస్ట్రేట్ రికార్డు చేసినట్లయితే అర్థమైనవిగా పరిగణిస్తారు. నిందితుడు పోలీసు కస్టడీలో వెల్లడించిన సమాచారం ఆధారంగా ఒక నిజాన్ని వెలికితీయగలిగినప్పుడు, సదరు సమాచారాన్ని అంగీకారయోగ్యమైనదిగా పరిగణించవచ్చు. అయితే ఆ సమాచారం కనుగొన్న నిజానికి మాత్రమే సంబంధించినదై ఉండాలి.

బీఎస్‌బీ2లో ప్రతిపాదించిన మార్పులు

డాక్యుమెంట్ల రూపంలో సాక్ష్యాలు: ఇండియన్ ఎవిడెన్స్ యాక్ట్ రాత ప్రతులు, మ్యాప్‌లు, క్యారికేచర్లను డాక్యుమెంటరీ సాక్ష్యాలుగా పరిగణించింది. అయితే బీఎస్‌బీ2 ఎలక్ట్రానిక్ సాక్ష్యాలను కూడా డాక్యుమెంటరీ సాక్ష్యంగా చేర్చింది. నిజప్రతి (ఒరిజినల్ డాక్యుమెంట్) అందులో భాగాలుగా ఉన్న ఎలక్ట్రానిక్ రికార్డులు, వీడియో రికార్డులను ప్రాథమిక సాక్ష్యాలుగా పరిగణిస్తారు. ద్వితీయ ప్రాధాన్య సాక్ష్యాలుగా డాక్యుమెంట్లు, మౌఖిక సాక్ష్యాలను పరిగణిస్తారు. అయితే ఇవి నిజప్రతిలో ఉన్న అంశాలేనని నిరూపించాలి. ఇండియన్ ఎవిడెన్స్ యాక్ట్‌లో పేర్కొన్న ఈ వర్గీకరణను బీఎస్‌బీ2 కొనసాగించింది.

మౌఖిక సాక్ష్యం: ఇండియన్ ఎవిడెన్స్ యాక్ట్ ప్రకారం, కేసు విచారణ సందర్భంగా కోర్టులో మౌఖికంగా వెల్లడించే అంశాలను మౌఖిక సాక్ష్యంగా పరిగణిస్తారు. బిఎస్‌బి2 ఈ మౌఖిక సాక్ష్యాన్ని ఎలక్ట్రానిక్ రూపంలో ఇవ్వడానికి అనుమతిస్తుంది. దీని ప్రకారం సాక్షులు, నిందితులు, బాధితులు ఎలక్ట్రానిక్ సాధనాల ద్వారా తమ సాక్ష్యాలను చెప్పవచ్చు.

ఎలక్ట్రానిక్ లేదా డిజిటల్ సాక్ష్యాల స్వీకారయోగ్యత: కంప్యూటర్లలో ఆప్టికల్ లేదా మ్యాగ్నటిక్ మీడియా రూపంలో నిక్షిప్తమైన లేదా ప్రచురించిన సమాచారాన్ని డాక్యుమెంటరీ సాక్ష్యంగా పరిగణిస్తారు. అటువంటి సమాచారాన్ని కొన్ని కంప్యూటర్లలో నిక్షిప్తం చేయవచ్చు. ఎలక్ట్రానిక్, డిజిటల్ రికార్డులకు, పేపర్ రికార్డులతో సమాన ప్రాధాన్యతను బీఎస్‌బీ2 కల్పిస్తోంది. సెమీకండక్టర్ మెమరీ లేదా స్మార్ట్‌ఫోన్లు, ల్యాప్‌టాప్‌ల వంటి కమ్యూనికేషన్ ఉపకరణాల్లో నిక్షిప్తమైన సమాచారాన్ని కూడా ఎలక్ట్రానిక్ రికార్డులుగా బీఎస్‌బీ2 పరిగణిస్తుంది. ఈమెయిల్స్, సర్వర్ లాగ్స్, స్మార్ట్ ఫోన్స్, లొకేషనల్ ఎవిడెన్స్ మరియు వాయిస్ మెయిల్స్ కూడా ఎలక్ట్రానిక్ రికార్డుల పరిధిలోకే వస్తాయి.

ద్వితీయ ప్రాధాన్య సాక్ష్యం: లిఖితపూర్వక, మౌఖిక అంగీకారాలను, డాక్యుమెంట్లను పరిశీలించే నైపుణ్యమున్న వ్యక్తి డాక్యుమెంట్‌ను పరిశీలించిన తర్వాత ఇచ్చే సాక్ష్యాన్ని బీఎస్‌బీ2 ద్వితీయ ప్రాధాన్య సాక్ష్యంగా పరిగణిస్తుంది.

ఉమ్మడి విచారణ: ఒకే నేరానికి సంబంధించి ఒకరికంటే ఎక్కువ మంది వ్యక్తులను విచారిస్తే దాన్ని ఉమ్మడి విచారణ అంటారు. ఇండియన్ ఎవిడెన్స్ యాక్ట్ ప్రకారం ఒక కేసుకు సంబంధించి ఉమ్మడి విచారణ సందర్భంగా ఒక నిందితుడు నేరాన్ని అంగీకరించినప్పుడు, మరో నిందితుడిపై దీని ప్రభావం రుజువైతే, ఇద్దరూ నేరాన్ని అంగీకరించినట్టుగా పరిగణిస్తారు. బీఎస్‌బీ2 ఈ నిబంధనను మరింత విస్తృతంగా వివరించింది. ఒక కేసుకు సంబంధించి కొంతమంది నిందితులను విచారించినప్పుడు, వారిలో ఒక నిందితుడు పరారీలో ఉన్నా, అరెస్ట్ వారెంట్‌కు స్పందించకపోయినా అతడు కూడా ఈ ఉమ్మడి విచారణలో భాగంగానే పరిగణించాలని బీఎస్‌బీ2 స్పష్టం చేసింది.

మిగతా రేపటి నిపుణలో..

జమలాపురపు విఠల్‌రావు
సీనియర్ జర్నలిస్ట్

విద్య, ఉద్యోగ సమాచారం

ఎన్‌హెచ్‌బీలో...

నేషనల్ హౌజింగ్ బ్యాంక్ (ఎన్‌హెచ్‌బీ)లో రెగ్యులర్/కాంట్రాక్ట్ ప్రాతిపదికన కింది పోస్టుల భర్తీకి ప్రకటన విడుదలైంది.

- **మొత్తం ఖాళీలు:** 25
- **పోస్టులు:** జనరల్ మేనేజర్, అసిస్టెంట్ జనరల్ మేనేజర్, డిప్యూటీ మేనేజర్ తదితరాలు
- **దరఖాస్తు:** ఆన్‌లైన్‌లో
- **చివరితేదీ:** జూలై 19
- **వెబ్‌సైట్:** www.nhb.org.in

ఎయిమ్స్‌లో...

నాగ్‌పూర్‌లోని ఆల్ ఇండియా ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ (ఎయిమ్స్)లో కింది పోస్టుల భర్తీకి ప్రకటన విడుదలైంది.

- **మొత్తం ఖాళీలు:** 6
- **పోస్టులు:** జనరల్ సర్జరీ, లెక్చరర్ ఇన్ నర్సింగ్, రేడియోథెరపీ, రేడియో డయాగ్నసిస్ తదితరాలు
- **దరఖాస్తు:** ఆఫ్‌లైన్‌లో
- **చివరితేదీ:** జూలై 29
- **వెబ్‌సైట్:** https://aiimsnagpur.edu.in

ఎన్‌ఎండీసీలో...

హైదరాబాద్‌లోని ఎన్‌ఎండీసీ లిమిటెడ్‌లో కింది ఖాళీల భర్తీకి ప్రకటన విడుదలైంది.

- **మొత్తం ఖాళీలు:** 12
- **పోస్టులు:** ఎగ్జిక్యూటివ్ ట్రెయినీ
- **విభాగాలు:** ఫైనాన్స్, కమర్షియల్
- దరఖాస్తు, చివరితేదీ, ఎంపిక తదితరాలు వెబ్‌సైట్‌లో చూడవచ్చు
- **వెబ్‌సైట్:** www.icmai.co.in

ఆన్‌లైన్‌లో స్టడీ మెటీరియల్

పోటీ పరీక్షల ప్రత్యేకం

- భారత న్యాయ సంహిత, గ్రూప్స్ : జాగ్రఫీ కోసం పై క్యూఆర్ కోడ్‌ను స్కాన్ చేయండి.

గంగానదిని జాతీయ నదిగా ఏ సంవత్సరంలో ప్రకటించారు?

భారతదేశం - నదులు

1. జతపరచండి.
ఎ. ట్రాన్స్ హిమాలయాలు — 1. సింధూ
బి. ఉన్నత హిమాలయాలు — 2. బ్రహ్మపుత్ర
సి. మధ్య హిమాలయాలు — 3. గంగా
డి. శివాలిక్ — 4. రావి
5. సొనాలి
ఎ) ఎ-1, బి-3, సి-4, డి-5, ఇ-2
బి) ఎ-2, ఎ-1, బి-3, సి-4, డి-5
సి) ఎ-2, ఎ-1, బి-3, సి-5, డి-4
డి) ఎ-1, బి-2, బి-3, ఎ-4, బి-5

2. మధ్య హిమాలయ నదులను గుర్తించండి.
1. బియాస్ 2. చీనాబ్
3. రావి 4. జీలం
5. సట్లెజ్
ఎ) 1, 2, 3, 4, 5 బి) 2, 3, 4
సి) 1, 2, 3, 4 డి) 5

3. ఉన్నత హిమాలయాల్లో ప్రవహించే నదులను గుర్తించండి.
1. గంగా 2. గండక్
3. తీస్తా 4. సట్లెజ్
5. కాళి
ఎ) 1, 2, 3, 5 బి) 2, 3, 4
సి) 4 డి) 1, 2, 3, 4, 5

4. ట్రాన్స్ హిమాలయాల్లో ప్రవహించే నదులను గుర్తించండి.
1. అరుణ్ 2. సింధూ
3. సట్లెజ్ 4. బ్రహ్మపుత్ర
5. గంగా
ఎ) 1, 2, 3, 4, 5 బి) 2, 3, 4
సి) 1, 2, 3, 4 డి) 1, 2, 4

5. సింధూ నది కుడివైపు ఉపనదులను గుర్తించండి.
1. ష్యోక్ 2. స్వాత్ (swat)
3. జస్కర్ 4. సట్లెజ్
5. రావి
ఎ) 1, 2, 3, 4 బి) 1, 3, 4
సి) 3, 4, 5 డి) 1, 2

6. సింధునది ఎడమవైపు ఉపనదులను గుర్తించండి.
1. బియాస్ 2. జస్కర్
3. కిషన్ గంగా 4. డ్రాస్(dras)
5. విభోవ 6. జీలం
7. చీనాబ్
ఎ) 2, 3, 1, 6, 7
బి) 3, 1, 6, 7, 5
సి) 4, 5
డి) 7, 6, 3, 5, 2, 1

7. జతపరచండి.
ప్రాచీన నామం — ప్రస్తుత నామం
1. విత్తస — ఎ. బియాస్
2. చంద్రభాగ — బి. జీలం
3. పరుషని — సి. రావి
4. విపస — డి. సట్లెజ్
5. శతుద్రి — ఇ. చీనాబ్
ఎ) 1-బి, 2-ఇ, 3-డి, 4-ఎ, 5-సి
బి) 1-ఇ, 2-సి, 3-ఎ, 4-బి, 5-డి
సి) 1-బి, 2-ఎ, 3-డి, 4-సి, 5-ఇ
డి) 1-ఎ, 2-బి, 3-డి, 4-సి, 5-ఇ

8. ఊలార్ సరస్సుకు సంబంధించి సరైన అంశాలను గుర్తించండి.
1. ఊలార్ సరస్సు భారత దేశంలో అతిపెద్ద మంచి నీటి సరస్సు
2. జీలం నది ఏర్పరుస్తుంది
3. శ్రీనగర్ ప్రాంతంలో ఉంది
4. ఊలార్ సరస్సు భారతదేశంలో అతిపెద్ద ఉప్పునీటి సరస్సు
ఎ) 1, 2 బి) 1, 2, 3
సి) 1, 3, 4 డి) 1, 2, 4

9. సింధూ ఉపనదుల్లో మూడు దేశాల గుండా ప్రవహించేది ?
ఎ) బియాస్ బి) చీనాబ్
సి) రావి డి) సట్లెజ్

10. భారతదేశంలో అతిపొడవైన ఇందిరా గాంధీ కాలువ కింది వాటిలో ఏ నదులకు సంబంధించింది?
ఎ) సట్లెజ్ - బియాస్
బి) సట్లెజ్ - రావి
సి) బియాస్ - జీలం
డి) బియాస్ - చీనాబ్

11. జతపరచండి.
నది — జన్మస్థానం
1. జీలం — ఎ. రోహ్‌తంగ్
2. చీనాబ్ — బి. పీర్‌పంజల్
3. రావి — సి. బారాలాప్చా కనుమ
4. సట్లెజ్ — డి. మానస సరోవరం
సరైన జతను గుర్తించండి.
ఎ) 1-బి, 2-సి, 3-ఎ, 4-డి
బి) 1-ఎ, 2-సి, 3-బి, 4-డి
సి) 1-బి, 2-సి, 3-డి, 4-ఎ
డి) 1-బి, 2-డి, 3-ఎ, 4-సి

12. సింధూ ఉపనదులకు సంబంధించి సరైన అంశాలను గుర్తించండి.
1. బియాస్ సింధు ఉపనదుల్లో అతిపెద్ద ఉపనది
2. చీనాబ్ నది ప్రాచీన నామం అసికిని
3. చీనాబ్ సింధూ ఉపనదుల్లో అతిచిన్నది
4. ఐరావతి రావికి ప్రాచీన నామం
ఎ) 1, 2, 3, 4 బి) 2, 3, 4
సి) 1, 2, 4 డి) 2, 4

13. భారతదేశంలో అతిపెద్ద నది ద్వీపం ఏ రాష్ట్రంలో ఉంది?
ఎ) త్రిపుర బి) అసోం
సి) సిక్కిం డి) మిజోరం

14. ప్రపంచంలోనే అత్యంత లోతైన గార్జ్‌ను ఏర్పరిచిన నది?
ఎ) గంగా బి) తీస్తా
సి) బ్రహ్మపుత్ర డి) గోదావరి

15. కింది వాటిలో అసోం దుఃఖదాయని అని ఏ నదిని అంటారు?
ఎ) గంగా బి) తీస్తా
సి) దామోదర డి) బ్రహ్మపుత్ర

16. బ్రహ్మపుత్ర నదికి గల ఇతర పేర్లను గుర్తించండి.
1. సైడాంగ్ — ఎ. అసోం
2. యార్లాంగ్ — బి. చైనా
3. త్సాంగ్ పో — సి. బంగ్లాదేశ్
4. దిహంగ్ — డి. అరుణాచల్‌ప్రదేశ్
5. జమున — ఇ. టిబెట్
ఎ) 1-ఎ, 2-సి, 3-ఇ, 4-డి, 5-బి
బి) 1-ఎ, 2-బి, 3-ఇ, 4-డి, 5-సి
సి) 1-బి, 2-ఎ, 3-ఇ, 4-డి, 5-సి
డి) 1-ఎ, 2-బి, 3-డి, 4-ఇ, 5-సి

17. ఏ సంవత్సరంలో గంగానదిని జాతీయ నదిగా ప్రకటించారు?
ఎ) 2007 బి) 2009
సి) 2010 డి) 2008

18. బీహార్‌లో గండక్ నది ఏ పేరుతో ప్రసిద్ధి?
ఎ) సాలిగ్రామి బి) నారాయణి
సి) కాళిసింధ్ డి) కోసి

19. గంగా, యమునా, సరస్వతి నదులు కలిసే ప్రాంతం?
ఎ) రుద్ర ప్రయాగ్ బి) దేవి ప్రయాగ
సి) ప్రయాగ్ రాజ్ డి) కరణ్ ప్రయాగ

20. జతపరచండి.
ఎ. కరణ్‌ప్రయాగ — 1. అలకనంద-మందాకిని
బి. దేవ ప్రయాగ — 2. అలకనంద-పిండార్
సి. రుద్ర ప్రయాగ — 3. అలకనంద - భగీరథ
డి. ప్రయాగ్ రాజ్ — 4.గంగ-యమున-సరస్వతి
ఎ) ఎ-1, బి-3, సి-2, డి-4
బి) ఎ-2, బి-3, సి-4, డి-1
సి) ఎ-2, బి-4, సి-1, డి-3
డి) ఎ-2, బి-3, సి-1, డి-4

21. బంగ్లాదేశ్‌లో గంగానది ఏ పేరుతో ప్రసిద్ధి?
ఎ) జమునా బి) పద్మ
సి) నారాయణి డి) మేఘనా

22. గంగానదికి ఎడమవైపు కలిసే నదులను గుర్తించండి.
1. యమున 2. చంబల్
3. బెట్వా 4. గోమతి
5. రామ్‌గంగా 6. గోమతి(డౌట్)
7. గండక్ 8. సోన్
ఎ) 4, 1, 6, 7, 8
బి) 1, 6, 4, 7 సి) 1, 2, 3, 8
డి) 4, 5, 6, 7

23. గంగానదికి కుడివైపు కలిసే నదులను గుర్తించండి.
1. కెన్ 2. సోన్
3. ఘగ్రా 4. దామోదర్
5. మహనంద్ 6. బెట్వా
7. యమున 8. కోసి
ఎ) 8, 3, 5 బి) 2, 1, 4, 6, 7
సి) 4, 6, 7, 2, 3 డి) 1, 2, 4, 6

24. బెంగాల్ దుఃఖ దాయనిగా పిలిచే నది?
ఎ) బ్రహ్మపుత్ర బి) కోసి
సి) దామోదర్ డి) సోన్

25. జతపరచండి.
1. సోన్ — ఎ. మాల్వా పీఠభూమి
2. దామోదర్ — బి. అమర్ కంటక్
3. చంబల్ — సి. చోటానాగపూర్ పీఠభూమి
4. కెన్ — డి. మీలం హిమాని నదం
5. సరయు — ఇ. కైమూర్ కొండలు
ఎ) 1-బి, 2-సి, 3-ఎ, 4-డి, 5-ఇ
బి) 1-సి, 2-ఎ, 3-డి, 4-ఇ, 5-బి
సి) 1-డి, 2-సి, 3-ఎ, 4-బి, 5-ఇ
డి) 1-ఇ, 2-సి, 3-ఎ, 4-బి, 5-డి

26. కింది వాటిలో యమున నది ఉపనదులను గుర్తించండి.
1. కెన్ 2. బెట్వా
3. చంబల్ 4. సరయు
ఎ) 1, 2, 3 బి) 2, 3, 4
సి) 1, 2 డి) 2, 3

27. అయోధ్య నగరం కింది వాటిలో ఏ నది తీరాన ఉంది?
ఎ) గోమతి బి) యమున
సి) మందాకిని డి) సరయు

28. ఢిల్లీ పట్టణం కింది వాటిలో ఏ నది తీరాన ఉంది?
ఎ) యమున బి) గంగా
సి) సరయు డి) రామ్‌గంగా

29. కేదార్‌నాథ్ పుణ్యక్షేత్రం ఏ నది తీరాన ఉంది?
ఎ) మందాకిని బి) అలకనంద
సి) భగీరథ డి) పిండార్

30. జతపరచండి.
1. కోసి నది — ఎ. బెంగాల్ దుఃఖ దాయని
2. దామోదర నది — బి. బీహార్ దుఃఖ దాయని
3. బ్రహ్మపుత్ర నది — సి. అసోం దుఃఖ దాయని
ఎ) 1-సి, 2-బి, 3-ఎ
బి) 1-బి, 2-సి, 3-ఎ
సి) 1-సి, 2-ఎ, 3-బి డి) పైవేవీకావు

31. గోదావరి నది ఏ రాష్ట్రాల్లో అధిక పరీవాహక ప్రాంతం కలిగి ఉంది?
ఎ) మహారాష్ట్ర - తెలంగాణ - మధ్యప్రదేశ్ - ఛత్తీస్‌గఢ్
బి) తెలంగాణ - కర్నాటక - ఆంధ్రప్రదేశ్ - ఒడిశా
సి) తెలంగాణ - ఒడిశా - ఆంధ్రప్రదేశ్ - కర్ణాటక
డి) మహారాష్ట్ర - తెలంగాణ - కర్ణాటక - ఆంధ్రప్రదేశ్

32. కింది వాటిలో గోదావరి ఎడమవైపు ఉపనదులను గుర్తించండి.
1. మంజీర 2. మానేరు
3. ప్రాణహిత 4. శబరి
5. వార్ధా 6. కడెం
7. మాచ్‌ఖండ్ 8. ప్రవర
ఎ) 1, 2, 8 బి) 4, 5, 7
సి) 7, 5, 4, 6 డి) 4, 6, 5, 7, 1

33. గోదావరి నది కుడివైపు ఉపనదులను గుర్తించండి.
1. ప్రవర 2. మూల
3. మానేరు 4. సీలేరు
5. దుద్‌వా 6. పూర్ణ
7. కిన్నెరసాని 8. మంజీర
ఎ) 8, 1, 2, 3 బి) 3, 2, 1, 8, 7
సి) 4, 5, 6, 7, 8 డి) 6, 7, 5, 4

34. చిత్రకూట్ జలపాతం ఏ నదిపై ఉంది?
ఎ) శబరి బి) శరావతి
సి) ఇంద్రావతి డి) మంజీర

35. కింది వాటిలో సరికాని అంశాలను గుర్తించండి.
1. గంగానది దేశంలో 11 రాష్ట్రాల నుంచి ప్రవహిస్తుంది
2. గోదావరి దేశంలో 6 రాష్ట్రాల నుంచి ప్రవహిస్తుంది
3. కృష్ణా నది 5 రాష్ట్రాల్లో ప్రవహిస్తుంది
4. మహానది పరివాహక ప్రాంతం 5 రాష్ట్రాల్లో విస్తరించింది
ఎ) 2, 3 బి) 1, 2, 3
సి) 1, 4 డి) 1, 3, 4

36. కృష్ణా నదికి సంబంధించి సరైన వాక్యాలను గుర్తించండి.
1. కృష్ణా నది నల్లగొండ, మహబూబ్‌నగర్, నల్లగొండ - కృష్ణా, గుంటూరు జిల్లాలో మాత్రమే ప్రవహిస్తుంది
2. కృష్ణా ఉపనదుల్లో అతిపొడవైనది భీమా నది
3. తుంగభద్ర కృష్ణా ఉపనదుల్లో అతిపెద్దది
4. కృష్ణా నది హంసల దీవి దగ్గర బంగాళఖాతంలో కలుస్తుంది
ఎ) 1, 2, 3, 4 బి) 2, 3, 4
సి) 1 డి) 1, 4

37. కృష్ణా నది ఏ రాష్ట్రాల్లో అధిక పరివాహక ప్రాంతం కలిగి ఉంది?
ఎ) కర్ణాటక, మహారాష్ట్ర, తెలంగాణ, ఆంధ్రప్రదేశ్
బి) మహారాష్ట్ర, కర్ణాటక, తెలంగాణ, ఆంధ్రప్రదేశ్
సి) కర్ణాటక, తెలంగాణ, మహారాష్ట్ర, ఆంధ్రప్రదేశ్
డి) తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, మహారాష్ట్ర, కర్ణాటక

సమాధానాలు

1.బి	2.సి	3.ఎ	4.సి
5.డి	6.బి	7.సి	8.బి
9.డి	10.ఎ	11.ఎ	12.డి
13.బి	14.సి	15.డి	16.బి
17.డి	18.బి	19.సి	20.డి
21.బి	22.డి	23.బి	24.సి
25.సి	26.ఎ	27.డి	28.ఎ
29.ఎ	30.బి	31.సి	32.సి
33.బి	34.సి	35.ఎ	36.బి
37.ఎ			

ఎం.ప్రవీణ్ కుమార్
విషయనిపుణులు
హైదరాబాద్